ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి ఎం.దుర్గారావు దొర సూచించారు. మండల పరిధిలోని చిన కొత్తలంక గ్రామంలో మంగళవారం జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర గృహ దర్శన కార్యక్రమంలో పాలొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య శ్రీ ఇకెవైసి ద్వారా యాప్‌కి సంబంధించిన పలు సూచనలు ఆరోగ్య సిబ్బందికి ఆయన వివరించారు. దీని ద్వారా గర్భిణుల నమోదు, పిల్లల ఆరోగ్య స్థితిగతుల నమోదు వంటి ప్రక్రియలలో తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ క్లర్క్ రామకష్ణ, ఎంపిహెచ్ఇఒ సిహెచ్.సూర్యారావు, హెల్త్ సూపర్‌వైజర్ రమేష్ , ఆరోగ్య కార్యకర్త ఎస్ఆదిలక్ష్మి మరియు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పారిశుధ్యం అధ్వానం

- పేరుకుపోతున్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు
- పూడుకుపోతున్న మురుగు కాలువలు

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కేంద్రం అమలాపురం పట్టణం. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన ఉంది పట్టణ ప్రస్తుత పరిస్థితి. పట్టణంలో మొత్తం 30 వార్డులు ఉండగా ఈ వార్డుల్లో 54 వేల పైచిలుకు జనాభా జీవిస్తున్నారు.ఈ 30 వార్డుల్లో 160 మంది పారిశుధ్య కార్మికులు నిత్యం విధులు నిర్వహిస్తున్నారు. అమలాపురం పురపాలక సంఘం ఈ పారిశుధ్య పనులకు బడ్జెట్లో నెలకు 35 లక్షలు కేటా ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా సరే పట్టణంలో ప్రధానంగా పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఏ వీధిలో చూసినా చెత్తా చెదారంతో నిండిపోయి ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. పట్టణంలోని మురికి కాలువల సంగతి అయితే చెప్పనవసరం లేదు. ఏం మురికి కాలువ చూసినా పూడికలతో నిండిపోయి చెత్తా చెదారంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచి పోయింది. చివరకు ఈ మురికి కాలువలు పొంగి పొర్లి రోడ్లపైకి ప్రవహిస్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల రాకపోకలకు స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా ఈ మురుగు కాలువల నుంచి వెలువడే దుర్వాసన భరించ లేక పోతున్నామని వీటితో పాటు దోమల బెడద ఎక్కువగా ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు అంటున్నారు. వీటికి తోడు పట్టణంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి . పట్టణంలో ఎక్కడ చెత్త కుప్పలు ఉన్నాయో వాటిని ఆవాసాలుగా మార్చుకుని అపరిశుభ్ర వాతావరణం సష్టిస్తున్నాయి. మురికివాడల్లో తిష్టవేసి ప్రజలు అనారోగ్యం పాలు అయ్యేలా చేస్తున్నాయి.తమ కాలనీలో పారిశుధ్య పనులు సక్రమంగా లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పట్టణంలో కల్వకొలను వీధి, గండు వీధి, అబ్బిరెడ్డివారి వీధి, సావరం , సూర్యనగర్ , మద్దాలవారి పేట, హౌసింగ్ బోర్డ్ కాలనీ, విద్యుత్ నగర్ తదితర ప్రాంతాల్లో మురికి కాలవలో చెత్త చేరడంతో మూసుకు పోయి నీరు పారడం లేదనీ ఎక్కడి చెత్త అక్కడే ఉండిదుర్వాసనతో పాటు దోమల బెడద అధికంగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. అంతే కాకుండా దోమల, పందులు వలన కాలనీవాసులు తరుచు రోగాల బారిన పడుతున్నారన్నారు. పారిశుధ్య సమస్య వలన ఏర్పడిన అపరిశుభ్ర వాతావరణంతో రోగాలు వస్తునాయని కాలనీవాసులు ప్రతి నెల సంపాదించిన సంపాదనలో ఎక్కువ శాతం ఆసుపత్రికి ఖర్చు చేయవలసి వస్తుందన్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడికలు తొలగించాలని వారు కోరుకుంటున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిన ప్రధాన రహదారి

ఎక్కడ మురికి అక్కడే

మురికి కాలవలోని పూడికలు తొలగించక పోవడంతో మురికినీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. దీంతో దుర్వాసన భరించలేక ఇబ్బంది పడుతున్నాం . అంతే కాకుండా మా కాలనీలో రోజురోజుకీ దోమల బెడద అధికమవుతో. అధికారులు ఇప్పటికైనా మేల్కొని పారిశుద్ధ్య సమస్య లేకుండా చేస్తారని కోరుకుంటున్నాం.

-షేక్ కరీముల్లా ఖాన్,ఎవిఆర్‌నగర్ కాలనీ, అమలాపురం

తరచూ రోగాల బారిన పడుతున్నాం

నా కాలనీలో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. కాలనీలో రోజువారి పారిశుధ్య పనులు నిర్వహణ లేక ఈ దుస్థితి ఏర్పడింది. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేదు. మధ్యతరగతి కుటుంబాలు ఉండే ఈ కాలనీలో నెలకు వచ్చే జీవితంలో అధిక శాతం ఆస్పత్రికి ఖర్చు పెట్టాల్సి వస్తోంది.

-ఎ. మానస ,గృహిణి, శ్రీరామనగర్, అమలాపురం

నేడు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ

కాకినాడలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఈ నెల 27, 28, 29 తేదీల్లో స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభలకు కాకినాడ ముస్తాబైంది. సభలు జరగనున్న ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ ప్రాంగణంగా నామకరణం చేశారు.

మహాసభల సందర్భంగా నగరంలోని పలు కూడళ్లలో ఎస్‌ఎఫ్‌ఐ జెండాలు, బ్యానర్లు, తోరణాలతో అలంకరించారు. మెయిన్ రహదారుల వెంబడి హోర్డింగులు ఏర్పాటు చేశారు. వాల్ పెయింటింగ్స్ ద్వారా ప్రచారం చేపట్టారు. ఇలా మహాసభలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. 26 జిల్లాల నుంచి 500 మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొని విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు.

ముస్తాబైన సభా ప్రాంగణం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె చేపట్టారు. ప్రజాసంఘాలు , టిడిపి నాయకులు తదితరులు మద్దతు తెలిపారు. **మండపేట** మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు నూకల బలరాం, కె.కృష్ణవేణి డిమాండ్ చేశారు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద తమ డిమాండ్ల సాధన కోసం ఏర్పాటు చేసిన నిరశన శిబిరాన్ని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు జనసేన నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బంగారు కొండ కొమారపు నరేంద్ర కుమార్, లోవరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ మరియు టైమ్ స్కేల్ ఉద్యోగులను తక్షణమే రెగ్యు లైజ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు మంగళవారం నిరసన సమ్మెకు దిగారు. సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ మద్దతు తెలిపారు. రసనకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీ భావం తెలిపారు. నిరసన లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య, టిడిపి నాయ కులు జి.దొరబాబు, జె. సత్యనారాయణ, గొల్లపల్లి గోపి, విశ్రాంత ఉద్యోగుల నాయకులు సీతారామ రాజు, పలివెల రాంబాబు, మున్సిపల్ కార్మికులు ఎస్.అరుణ్ కుమార్, నక్కా అరుణ్ కుమార్, ఎం.శ్రీనివాసరావు, కాశి జార్జి, జి.రమేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

మండపేటలో మున్సిపల్ కాంట్రాక్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కె.కృష్ణవేణి, ఎంఎల్ఎ వేగుళ్ల

ముమ్మిడివరంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు

సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన లొల్ల, మెర్లపాలెం, వాడపల్లి గ్రామాలకు చెందిన 299 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు. ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో 17 వేలపైనే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.అన్నపూర్ణ, జెడ్‌పిటిసి సభ్యుడు బి.సాయిబాబా, ఆప్కా ఛైర్మన్ కప్పల శ్రీధర్, కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపిటిసి సభ్యుడు తూము రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పట్టాలను అందజేస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

ఉచిత బస్సు ప్రయాణ నిర్ణయం ఉపసంహరణకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

అధికార, ప్రతిపక్ష నాయకులు ఆర్‌టిసి మహిళలకు ఉచితం అనే పథకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉమ్మడి తూరు ్పగోదావరి జిల్లా ఎఐటియుసి అధ్య క్షులు సత్తిబాబు డిమాండ్ చేశారు. జిల్లా ఆంధ్ర ఆటోవాలా ఆటో వర్కర్స్ యూనియన్ అమలాపురం డివిజన్ స్థాయి కమిటీ సమావేశం మంగళవారం కురసాల వారి వీధి ఎఐటియుసి ఆఫీస్ నందు సమావేశం జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన నిర్వహించారు. సత్తిబాబు హాజరై మాట్లాడుతూ అధికార, పార్టీ ప్రతిపక్ష నాయకులు కర్ణాటక, తెలంగాణలో అమలవుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇక్కడ ఆంధ్ర లో కూడా ప్రకటించే విధానాన్ని ఆటో కార్మికుల పెద్ద సమస్యగా ఉందన్నారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షల సుమారు ఆటోలు జీవనోపాధి సాగిస్తూ.. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 16 వేల ఆటోలు జీవనోపాధి సాగిస్తున్నారన్నారు. దీని ఆటో మీద ఆధారపడే కుటుంబాలకు జీవనోపాధి పోతుందని కార్మికులు భయాందోళనలో ఉన్నారన్నారు. ఈ నిర్ణయం వెంటనే ఉపసం హరించుకోవాలని సమావేశం తీర్మానం చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని కలిసిన తరువాత మా సమస్య వారికి తెలియపరిచి విశ్వరూప్ ద్వారా ప్రభుత్వానికి సమాచారం అందే విధంగా కార్యాచరణ రూపొందించాలని తీర్మానించారు. కార్యక్రమానికి జిల్లా నాయకులు ఊటాల వెంకటేష్, మోకా శ్రీనివాసరావు, డివిజన్ కన్వీనర్ బొలిశెట్టి శంకర్, కో కన్వీనర్ రాయుడు ప్రసాద్, బొక్కా విజయ్ కుమార్, యడ్లవెల్లి ఏలియా, పడుచూరి చిన్న పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

15వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

రామచంద్రపురంలో ఖాళీ కంచాలు,గరిటెలతో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరింది. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ చెవిలో పువ్వులతో, కంచాలమోతతో నిరసన తెలిపారు. **మండపేట** కనీసవేతనం 26వేలు ఇవ్వాలని గ్రాట్యూటి అమలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు మంగళవారం ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు తదితరులు సంఘీభావం తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కంచాలను గరిటెలతో మోగిస్తూ కలువపువ్వు సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కష్ణవేణి, తడితరులు మాట్లాడుతూ 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కార్యకర్తలంతా పాల్గొన్నారు. **మామిడికుదురు** తహాశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగాచెవిలో పూలు పె ట్టుకుని, కంచాలు గరిటి మోత తో ప్రభుత్వాన్ని మేలు కొలుపుతూ నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవగీతాలు ఆలపించారు. యుటిఎఫ్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ, సిఐటియు నాయకులు కొండా సత్తిబాబు పాల్గొని మద్దతు తెలిపారు. **ముమ్మిడివరం** అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనంతో పాటు గ్రాడ్యుటీ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోపోవడం దారుణమని సిఐటీయు జిల్లా కార్యదర్శి జి దుర్గా ప్రసాద్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో ప్రాజెక్టు పరిధిలో అంగన్ వాడీ వర్కర్ల సమ్మె కొనసాగింది. సమస్యలు పరిష్కారం కాక పోవటంతో తీవ్ర మనోవేదనకు గురై సోమవారం శిబిరం నుంచి ఇంటికి వెళ్లి గుండె పోటుకు గురై మృతి చెందిన అంగన్ వాడీ సహాయకురాలు గంజా సుగుణ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు.అంగన్‌వాడీ నిరసనలకు అయినవిల్లి యుటిఎఫ్ సంఘీభావం తెలిపారు. వీరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య యుటిఎఫ్ నాయకులు మురుగేసన్, బొక్కా శ్రీనివాస్, ఈశ్వరరావు, ఆర్‌బివి.రమణ లతో పాటు ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జయలక్ష్మి, కెవివి.సుబ్బలక్ష్మి, వియశోద దేవి, ఎం.విజయలక్ష్మి, వి.సత్యవతి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ప్రాజెక్టు పరిధిలో అంగనవాడీలు చేస్తున్న నిర్వధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఖాళీ కంచాలు, గరిటెలతో అంగన్వాడి మహిళలు నిరసన తెలిపారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ఈ ధర్నా లో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరామ్, అంగనవాడీ జిల్లా కార్యదర్శి ఎం. దుర్గమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్ష రాలు వీరలక్ష్మి ఆధ్వర్యంలో కొనసాగింది. సిపిఐ నాయకులు స్టాలిన్, ఎఐటియుసి నాయకులు గోపాల్, పి.రాము మాట్లాడారు. మిడ్డే మీల్ వర్కర్స్ మద్దతు తెలిపి నిమ్మరసం ఇచ్చి మంగళవారం దీక్షను విరమింపజేశారు. సమ్మెలో అంగనవాడీ జిల్లా సభ్యులు వాసంశెట్టి సూర్యకుమారి, మండల అధ్యక్షులు విజయలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా ఖాళీ కంచాలు మోగిస్తూ తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆయా మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

ప్రజాశక్తి-మండపేట

అంగన్‌వాడీ ఆయా మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వం డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ముమ్మిడివరం ప్రాజెక్టు పరిధిలో ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి అంగన్‌వాడీ ఆయా జి సుగుణమ్మ సోమవారం టెన్ట్ లోనే నినాదాలు చేస్తూ కుప్పకూలిపోయారు. దీంతో తోటి అంగన్‌వాడీలు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీక రించారు. మృతిరాలి కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించడంతోపాటు ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని కె.కృష్ణవేణి అన్నారు.

మండపేటలో కంచాలు, గరిటెలతో నిరసన అంగన్‌వాడీల నిరసన, మద్దుతు తెలుపుతున్న కె.కృష్ణవేణి

మామిడికుదురులో చెవిలోపువ్వులతో, కంచాలమోతతో అంగన్‌వాడీలు నిరసన

ముమ్మిడివరంలో మృతి చెందిన సహాయకురాలు సుగుణకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న అంగన్‌వాడీలు

అమలాపురంలో ఖాళీ కంచాలను మోగిస్తూ అంగన్‌వాడీల నిరసన

రాజకీయ పార్టీల నాయకులతో ఆర్‌డిఒ సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులతో రామచంద్రపురం ఆర్‌డిఒ సుధాసాగర్ మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వారి వారి అభిప్రాయాలను వివరాలను ఆర్‌డిఒ తెలుసుకున్నారు. ప్రతివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఆయా పార్టీలు ఎన్నికల కమిషన్ దష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఎప్పటికీ ఆయా పంచాయతీలో ఓటర్ల లిస్టులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, రామచంద్రపురం తహాశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, కె.గంగవరం మండల తహాశీల్దార్ వైద్యనాథ శర్మ, కాజులూరు మండల డిప్యూటీ తహాశీల్దార్ సుబ్బారావు, కాంగ్రెస్ జనసేన, టిడిపి, వైసిపిలకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగరలో వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వావి హుండీ ఆదాయం లెక్కింపు మంగళవారం జరిగింది. రామచంద్రపురం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో హుండీని తెరిచి లెక్కించగా రూ.29,711 నగదు వచ్చినట్లు ఆలయ ఇంఛార్జి ఇఒ రాంబాబు రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.

ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఆలమూరు

సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రమైన ఆలమూరు బస్టాండ్ సెంటర్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కొండే రామకృష్ణ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ సభ్యులు వి.సామ్యూల్, జె.యేసురాజు, జి.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూరక్షణ చట్టం రద్దుకు న్యాయవాదుల డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

ఆంధ్రప్రదేశ్ భూరక్షణ చట్టం రద్దును కోరుతూ న్యాయవాదులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. నెలరోజులుగా వివిధ రూపాలలో న్యాయవాదులు నిరసన తెలుపుతున్నారు. మంగళ వారం అమలాపురం, ముమ్మిడివరం, రాజోలు, కొత్తపేట బార్ అసోసియేషన్లకు చెందిన న్యాయ వాదులు అధిక సంఖ్యలో ఈ బైక్ ర్యాలీలో పాల్గొ న్నారు. కొత్తపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, భూరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని, న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, వుయ్ వాంట్ జస్టిస్ అనీ నినాదాలు చేశారు. ర్యాలీ అమలాపురం, అంబాజీపేట, ముక్కామల, కొత్తపేటల మీదుగా రావుల పాలెం వరకు కొనసాగింది. ఆయా ప్రాంతాల్లోని రెవెన్యూ కార్యాలయాల వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరిగా రావులపాలెంలో ప్రధాన హైవేపై మానవ హారం ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఏపి భూరక్షణ చట్టం రద్దు కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ భూహక్కులచట్టం 27/2023 ప్రతులను దహనం చేశారు. కార్యక్రమం లో యుపి.లక్ష్మణరావు, బాబి, కెఎల్‌వి.ప్రసాద్, ఆర్.శ్రీనివాస్, కాకర రాజారావు, కె.శేషగిరి రావు, ఎం.రవిరామ్, బి.భాస్కర్‌జోగేష్, ఎండి.అజామ్, ఎం.ఆదినారాయణరావు, ఎన్.చిన వెంకటేశ్వర రావు, ఎ.సురేష్, సిహెచ్.అజయ్ కుమార్, ఎ.ప్రసాద్, జి.ఎస్. నాయుడు, పి.రాధాకృష్ణ, వై.దొరబాబు, కె.సత్యనారాయణ, ఎం.చిన్నబ్బాయి, జి.రవితేజ, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో న్యాయవాదుల నిరసన

అవగాహన కల్పిస్తున్న ఎపిఎం ప్రసాద్

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రైతుకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ఉండాలని వెలుగు ఎపిఎం ప్రసాద్ అన్నారు. రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆదేశాల మేరకు డిఆర్‌డిఎ వైఎస్ఆర్ క్రాంతి పథం ఆధ్వర్యంలో మంగళవారం కర్రివాని రేవు గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఎపిఎం ప్రసాద్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించి వరి పెరటి తోటలు వేయడం ద్వారా భూమి సాంద్రతను కాపాడవచ్చునని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎపి సిఎన్ఎఫ్ ఎఒ శ్రీనివాస్, హేమలత, ప్రసాద్, ఏడుకొండలు, అభిమన్యుడు, అశోక్, పలువురు రైతులు పాల్గొన్నారు..

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని జె.కొత్తూరులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేట నుంచి రాజపూడి వెళ్తుండగా రాజపూడి గ్రామానికి చెందిన కోన సత్తిబాబు (36), గోకవరం నుంచి జగ్గంపేట వస్తున్న కర్రి రాజకుమార్ రెడ్డి (21) ఎదురెదురుగా బైకులతో బలంగా ఢీ కొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. సత్తిబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, రాజ్ కుమార్‌కు వివాహం కావాల్సి ఉంది. మృతదేహాలను పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్ లో బోల్తా కొట్టిన కారు

బీచ్ రోడ్డులో కారు బోల్తా.. తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

బీచ్ రోడ్డులో మంగళవారం ఒక కారు బోల్తా పడిన సంఘటనలో పలువురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. పిఠాపురానికి చెందిన ఒక కుటుంబం యు.కొత్తపల్లి మండలం కొండేవరం బంధువుల ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బీచ్‌కు బయల్దేరారు. ఉప్పాడ సుబ్బంపేట బీచ్ రోడ్డు సమీపంలో కారు రాళ్ల గుట్టను ఢీకొని ప్రమాదవశాత్తు బోల్తా పడింది. స్థానికులు పరుగు పరుగున అక్కడికి చేరుకుని కారులో ఉన్న మహిళ, చిన్నారితో పాటు ఇద్దరి సురక్షితంగా బయటికి తీశారు. వారిని వేరే వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో యువకుని మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని యల్లమెల్లి గ్రామ శివారులో విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన బొట్ల వీరబాబు (33) యువకుడు గ్రామ శివారులో మృతి చెంది ఉండడంతో చూసిన స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ వై.గణేష్‌కుమార్ చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

పసికందు హత్య కేసులో యావజ్జీవం

ప్రజాశక్తి - సీతానగరం

15 రోజుల పసికందు హత్య కేసులో నిందితునికి యావజ్జీవ శిక్ష విధిస్తూ 9వ అదనపు కోర్టు జడ్జి ఎం.మాధురి తీర్పు ఇచ్చారని పోలీసులు తెలిపారు. 2020లో పసికందును బావిలో పడేసి హత్య చేశారు. ఈ కేసుకు సంబంధించి అప్పటి కోరుకొండ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేశారు. గంధం కనకరత్నం, మలిరెడ్డి మహాలక్ష్మి, కాళ్ల సృజనలను నిందితులుగా గుర్తించారు. ఈ కేసులో ముగ్గురు నేరం చేసినట్టు రుజువైంది. ఈ కేసులో కనకరత్నం మతి చెందింది. శిశివు అమ్మమ్మ మలిరెడ్డి మహాలక్ష్మి, శిశువు తల్లి కాళ్ల సృజనలకు యావజ్జీవ ఖైదు, రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కేసు దర్యాప్తులో ప్రస్తుత సిఐ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణరావు, కోర్టు కానిస్టేబుల్ షరీఫ్ సాక్షాలను సకాలంలో కోర్టుకు అందించారు.

ధ్వంసం చేసే మద్యం బాటిళ్ల వద్ద పోలీసు అధికారులు

1074 లీటర్ల మద్యం ధ్వంసం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

2019 ఏప్రిల్ నుంచి 2021 సెప్టెంబర్ మధ్యకాలంలో మండల పరిధిలో నమోదు చేసిన 57 కేసుల్లోస్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను మంగళవారం పోలీసులు ధ్వంసం చేశారు. ఎస్‌పి ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి, జిల్లా ఎస్ఇబి ఎస్. ఖాదర్ బాషా, అమలాపురం డిఎస్ పి ఎం.అంబికా ప్రసాద్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎస్ఇబి జి.గంగాధరరావు, స్థానిక ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, పోలీస్, ఎస్ఇబి, రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీసుల సమక్షంలో స్వాధీనం చేసుకున్న 6018 మద్యం బాటిళ్లను రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన బాటిళ్ళలో 1074 లీటర్ల మద్యం విలువ సుమారు రూ.8.50 లక్షలు ఉంటుందని డిఎస్‌పి అంబికా ప్రసాద్ తెలిపారు.

11 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-దేవరపల్లి

దేవరపల్లి మండలం యాదవోలులో ఎస్ఇబి సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించారు. అక్రమంగా 11 మద్యం సీసాలను కలిగివున్న కూనాపం ఏడుకొండలు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ డి.సుధ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా ప్రారంభం

రామచంద్రపురం మండలం ద్రాక్షారామ హైస్కూల్లో ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి వేణు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమైంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అమలాపురం క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడల్లో పాల్గొనే క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజుల పాటు ఐదు క్రీడాంశాలలో ఐదు దశలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్, ఆడుదాం ఆంధ్రా నోడల్ అధికారి ఎస్.నుపూర్ అజయ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 515 గ్రామ సచివాలయ పరిధిలో ఈ క్రీడా పోటీలు ప్రారంభ మయ్యాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు విశాఖపట్నం కేంద్రంగా నిర్వహిస్తారని ఆమె స్పష్టం చేశారు. ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, మరో ఎంఎల్‌సి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ జి.కేశవర్ధన రెడ్డి, పురపాలక సంఘ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ వివిఎస్ నాయుడు, రాష్ట్ర ఆహార సంస్థ సభ్యులు జక్కంపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు(పి.గన్నవరం)** క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎంపిపి గనిశెట్టి నాగ లక్ష్మి అన్నారు. పి.గన్నవరం హైస్కూల్ లో ఆడుదాం ఆంధ్ర పోటీలను మంగళవారం సర్పంచ్ బొండాడ నాగమణి, ఎంపిడిఒ భారతి లు కలసి ప్రారంభించారు. మండలంలో గ్రామాల్లో సర్పంచ్ లు క్రీడా పోటీలు ప్రారంభించారు. **మామిడికుదురు** పెదపట్నంలంక, మామిడికుదురు, నగరం, మొగలికుదురు, మగటపల్లి, పాశర్లపూడి లంక, అప్పనపల్లి, ఈదరాడ అదుర్రు, గోగన్నమఠం హై స్కూళ్లలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడలను ఆయా సర్పంచులు ప్రారంభించారు. ఆయా స్కూల్ హెచ్ఎంలు హరనాథ్, సిహెచ్.నిరంజని, మామిడిలక్ష్మి, పిఎస్. చక్రవర్తి, కె.హనుమంతరావు, దుర్గాప్రసాద్, బావరాజు సూర్య ప్రకాశరావు, సాయిబాబా, ఎన్.శ్రీ దేవి, బావిసెట్టి నాగేశ్వరరావులు మాట్లాడారు. **అల్లవరం** ప్రభుత్వం చేపట్టిన "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమం చాలా అద్భుతమైనదని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, ఎఎంసి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఎంఇఒలు పాతేలి రాజు, సుబ్బారావు అన్నారు. చెముడులంక ఎస్జిఎస్ఎంఎం జెడిపి ఉన్నత పాఠశాలలో "ఆడుదాం ఆంధ్రా" క్రీడా కార్యక్రమాన్ని మంగళవారం వారు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, గ్రామ ఉపసర్పంచ్ దొండపాటి చంటి, సొసైటీ డైరెక్టర్ అడబాల వీర్రాజు, మోటూరు సురేష్, కార్యదర్శి యు.రేణుక, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు. **మండపేట** మండపేట, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని పలువురు ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎంపిపి ఉండమట్ల వాసు, మండలంలోని అర్తమూరు, ఏడిద, మెర్నిపాడు గ్రామాల సర్పంచులు గొలుగూరి అన్నపూర్ణ, బూరిగ ఆశీర్వాదం, గారపాటి సౌజన్య తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు పోతంశెట్టి ప్రసాద్, చిట్టూరి సతీష్, గ్రంధి శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి, మండల అభివృద్ధి అధికారి బదం రాజు, పంచాయతీ కార్యదర్శులు అనిల్ కుమార్, వీర్రాజు, సాధనాల శివభగవాన్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్రాక్షారామ హై స్కూల్లో ప్రారంభించారు. ఎంపిపి అంబటి భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు మెర్సిడి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఉన్నాయిపేట సర్పంచ్ పెమిరెడ్డి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రీడల పై మక్కువ పెంచుకోవాలని వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమార్ వ్యాఖ్యానించారు. వెంకటాయపాలెంలోని హైస్కూల్లో ఆడుదాంఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి త్రినాథ్, విఆర్‌ఒ కృష్ణ సచివాలయ కన్వీనర్ గోవింద్, క్రీడాకారులు పాల్గొన్నారు. ఆదివేదంగా హసన్ బాద హై స్కూల్ లో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించారు. **ఆత్రేయపురం** లొల్ల ఆత్రేయపురం గ్రామాల్లో జరిగిన ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమాలను ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కుందా అన్నపూర్ణ, ఆప్కాస్ డైరెక్టర్, కప్పల శ్రీధర్, ఎంపిడిఒ,ఒనాబి బుజ్జి తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండల పరిధిలోని కాట్రేనికోన సచివాలయం పరిధిలో జెడ్‌పి హైస్కూల్ గ్రౌండ్ లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రారంభించారు . అంతకుముందు కాట్రేనికోన పిహెచ్సి నందు ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంచిన సందర్భంగా నూతన ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, ఎంపిపి పాలెపు లక్ష్మి ధర్మ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నాతి సత్యనారాయణ, మండల అధ్యక్షులు నల్ల నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం కపిలేశ్వరపురం మండలంలోని అంగర, టేకి జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో ఆవరణల్లో నిర్వహించిన క్రీడా పోటీలను జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి సూర్యనారాయణ మూర్తి, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మండలంలోని ఆయా జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. గొల్లవిల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆటల పోటీలను జెడ్‌పిటిసి సభ్యుడుగెడ్డం సంపదరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాస్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, భీమనపల్లి, మునిపల్లి గ్రామాల సర్పంచ్ లు పెయ్యాల రాజ్ కుమార్,యర్రంశెట్టి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

అలమూరు మండలం చెముడులంకలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపిపి లక్ష్మణరావు, తదితరులు

మండపేట మండలం అర్తమూరులో పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ అన్నపూర్ణ

రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం హైస్కూల్లో పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ సతీష్‌కుమార్

పి.గన్నవరం హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభిస్తున్న ఎంపిపి, సర్పంచ్, ఎంపిడిఒ తదితరులు

పి.గన్నవరం టిక్కెట్ నాకే.. ఎంఎల్ఎ చిట్టిబాబు ధీమా

ప్రజాశక్తి-అయినవిల్లి

పి.గన్నవరం వైసిపి అభ్యర్థి ఎవరన్నది అధిష్టానం నిర్ణయం తీసుకోలేదు.. సర్వేలు అనుకూలంగా వచ్చినా, వ్యతిరేకంగా వచ్చినా తనకే టిక్కెట్టు ఇస్తారని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ధీమా వ్యక్తం చేశారు. అయినవిల్లి లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయం అంటేనే ప్రస్తుతం వెన్నుపోటు రాజకీయంగా మారిపోయింది. టిడిపి పార్టీ నుంచి వెన్నుపోటు రాజకీయం ఆనవాయితీ గా వస్తుందన్నారు. వైసిపిలో ఆనవాయితీ లేదన్నారు. టిక్కెట్ ఎవరికిచ్చినా వారితో కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర గ్రామీణ స్థాయి క్రీడా పోటీలను అయినవిల్లి మండలంలోని సిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు కుడుపూడి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

7వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

మండపేటలో ఎస్ఎస్ఎ సమ్మెకు యుటిఎఫ్ నాయకుల మద్దతు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు తలపెట్టిన సమ్మె మంగళవారానికి ఏడవ రోజుకుచేరింది. **మండపేట** జిల్లా కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారానికి ఏడవరోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు యుటిఎఫ్ నాయకులు కె గోపాలకష్ణారెడ్డి, ఎమ్ శ్రీనివాస్ తదితరులు మద్దతు ప్రకటించారు. వారు మాట్లాడుతూ విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పిఆర్‌సి అమలు చేయకుండా నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దారుణమన్నారు ఇప్పటికైనా వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండపేటకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎస్ సర్వేశ్వరరావు, శేషారావు, జె. నారాయణరావు, ఆర్కే మాధురి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల్లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా చేపట్టిన నిరవధిక దీక్షా శిబిరాన్ని శ్రీనివాస్ సందర్శించి పూర్తి మద్దతు తెలిపారు. ఏడవ రోజైన మంగళవారం సమ్మెలో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. వీరికి పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు పలికాయి. శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ మరియు పార్ట్ టైమ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పర్మినెంట్ చేయాలని, పిఆర్‌సి వర్తింప చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి ఎస్‌టియు, యుటిఎఫ్ సంఘాలతో పాటు కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపాయి. ఈ నిరసనలో సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో ఎస్ఎస్ఎ ఉద్యోగుల బిక్షాటన

యానాం వార్తలు

నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ

ఘనంగా జగన్నాథరావు జయంతి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో మేయర్‌గా పని చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు యర్రా జగన్నాథరావుకు యానాంలో అధికారులు నాయకులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫెర్రీ రోడ్డులో ఆయన విగ్రహానికి ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్.మునిస్వామి, ఎస్‌పి రఘునాయిగన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి రామకృష్ణ, సుబ్బారాయుడు, మద్దింశెట్టి జీయన్న, కెఎల్‌వి.ప్రసాద్, చెక్కల అరుణ్ కుమార్, సీతారామరాజు, ముత్యాల బోస్ పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వాలంటీర్ల వినతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

గ్రామీణ ప్రాంతాల్లో వాలంటీర్లు మంగళ వారం నుంచి సమ్మె బాట పెట్టారు. మంగళవారం వాలంటీర్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కాట్రేనికోన ఎంపిడిఒ ఎస్.వెంకటాచలానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించి సమ్మెకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో వాలంటీర్లు నిరసన కార్యక్రమం లో పాల్గొనలేదు. మండల వ్యాప్తంగా 400 మంది పైబడి వాలంటీర్లు ఉండగా 40 మంది వరకు వాలంటీర్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపిడిఒకు వినతి పత్రం సమర్పించిన వారిలో పల్లం, గెద్దనాపల్లి దొంతుకూరు గ్రామాలకు చెందిన వాలంటీర్లు పాల్గొన్నారు.

డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేస్తున్న వాలంటీర్లు

185 మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-పెదపూడి

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. వేంద్ర గ్రామంలో మంగళవారం పేదలకు ఆయన ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.

ఆయన మాట్లాడుతూ వేంద్ర, చింతపల్లి గ్రామాలకు సంబంధించి సుమారు 185 మందికి విలువైన ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశామన్నారు. సిఎం వైఎస్.జగన్ రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. ప్రతి పేదవాడు ఇంటి స్థలం పొంది, ఇల్లు నిర్మించుకోవాలని రూ.1.80 లక్షల రుణం కూడా అందజేస్తున్నారన్నారు. పార్టీలు, కులాలు, మతాలలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ మళ్లీ సిఎంగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, చింతపల్లి సర్పంచ్ కొల్లు లోవకుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి, జెడ్‌పిటిసి పేపకాయల వెంకటలక్ష్మి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, నర్ల సాంబమూర్తి, చింతా దొరబాబు, త్రిమూర్తులు, పేపకాయల సూర్యనారాయణ, కరెడ్ల వెంకన్నబాబు, మోర్త శ్రీను, ఎన్.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కొత్తపేట

ఆలమూరు, రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట మండలాల్లోని ప్రధాన చర్చిల్లో జరిగిన కార్యక్రమాల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. కొత్తపేటలోని స్థానిక బేతేలు మందిరంలో క్రిస్మస్ వేడుకలుఘనంగా నిర్వహించారు. యడిద్య దేవదాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్రిస్మస్ కేకు కట్ చేసి కొవ్వొత్తులు వెలిగించారు. కొత్తపేట వివిధ గ్రామాలకు చెందిన విశ్వాసులు, గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి, భాస్కరరావు, టిడిపి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న బండారు సత్యానందరావు

రాష్ట్రస్థాయికి గురజనాపల్లి సైన్స్ ప్రాజెక్ట్

ప్రజాశక్తి-కరప

గురజనాపల్లి హైస్కూల్ విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యిందని పాఠశాల హెచ్ఎం సాయి మోహన్ తెలిపారు. కాకినాడ మున్సిపల్ హైస్కూల్లో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గురజనాపల్లి సైన్స్ ప్రాజెక్ట్ ఎంపికవడం ఆనందంగా ఉందని సాయి మోహన్ పేర్కొన్నారు. ఉప్పు రైతులు సంక్షోభంలో కూరికు పోవడంతో వారి జీవనోపాధికి ఆధారం లేక గుట్టుగా జీవిస్తున్నారని అనే కాన్సెప్ట్ మీద తయారుచేసిన ప్రాజెక్టు పలువురును ఆకట్టుకుందన్నారు. ఈ ప్రాజెక్టును తొమ్మిదో తరగతి విద్యార్థులు పి.హారిక, పి.వైష్ణవి, గైడ్ టీచర్ వివి.రమణమూర్తి, స్టాఫ్ సెక్రటరీ ప్రసాదరావు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కొత్తపేట

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు విమర్శించారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హామీలను ఇచ్చి మోసం చేసిన సిఎం జగన్ బూటకపు మాటలను ప్రజలు అర్థం చేసుకుని, సరైన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కాయల జగన్నాథం దాట్ల సూర్యనారాయణ రాజు పాలంగి రవిచంద్ర, బందెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

రంగాకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో మంగళవారం వంగవీటి మోహన రంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం నల్లవంతన వద్ద రంగా విగ్రహానికి ఎంఎల్‌సిలు బొమ్మి ఇజ్రాయెల్, కుడిపూడి సూర్యనారాయణ రావు, కుడిపూడి భరత్, జన్నురి వెంకటేశ్వరావు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తొలుత అమలాపురంలో ఏరియా ఆసుపత్రిలో పాలు, బ్రెడ్, పండ్లు పంచిపెట్టారు. అనంతరం హరిమనోవికాస కేంద్రం వికలాంగుల కేంద్రంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. నాయకులు కల్వకొలను తాతాజి, నల్లా విష్ణు మూర్తి, నల్లా అజయ్, అమలాపురం మునిసిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వైస్ ఛైర్మన్ మట్టపర్తి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** అంగర గాంధీ సెంటర్ లో వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతిని, మాజీ మంత్రి దివంగత సంగీత వెంకటరెడ్డి జయంతి నిర్వహించార .ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించార . ఆయన చేసిన సేవలు పలువురు వక్తలు కొనియాడారు . అలాగే మాజీ మంత్రి సంగీత వెంకట రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పామర్రు, ఆలమూరు ఎంఎల్ఎగా ప్రాతినిత్యం వహించిన సంగీత వెంకట రెడ్డి మంత్రిగా ఈ ప్రాంతాల అభివద్ధికి ఎనలేని కషి చేశారన్నారు. కార్య క్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ యర్రా వీరన్న బాబు, , గంగుమళ్ళ రాంబాబు, పసలపూడి శ్రీనివాస్, ప్రగడ అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట**రంగా వర్ధంతి సందర్భంగా మండలంలోని ఏడిద గ్రామంలో రంగా విగ్రహానికి ఉపసర్పంచ్ చంద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి శ్రీహరి, పంచాయతీ వార్డు సభ్యులు అడపా లీలాజ్యోతి, వాసిరెడ్డి అర్జున్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** మండల పరిధిలోని కొత్తపేట వాడపాలెం గ్రామంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు, టిడిపి శ్రేణులతో రంగా విగ్రహానికి పూలమాల వేసికలసి నివాళులర్పించారు వానపల్లి అవిడి గ్రామాల్లో రంగ వర్ధంతి నిర్వహించారు. ఆయా కార్యమాల్లో సంఘ పెద్దలు, ఎంపిటిసి సభ్యుడు ధూళి సూరిబాబు, తోరం చోడియ్య ధూళి నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కొవ్వూరు పట్టణంకు చెందిన **వెల్లా రామారావు** గారి భార్య **కృష్ణవేణి** అను నాకు మంగళగిరి సబ్‌డివిజన్ తాడేపల్లి మండలం, తాడేపల్లి గ్రామం తాలూకు 12వ బ్లాకు సమీప డోరునెంబరు 12-462 నందు 242.5 చ॥గ॥ఖాళీ ఇంటి స్థలం కలదు. ఈ ఖాళీస్థలం మంగళగిరి సబ్‌రిజస్ట్రారు కార్యాలయంలో నెంబరు **3948/2005 Dt.28-4-2005** లో నా పేరునా రిజిష్టరు కాబడియున్నది. ఈ ఆస్థికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు ది.**23-12-2023** తేదీన జిరాక్స్ నిమిత్తం కొవ్వూరులో గల మెయిన్ బజారుకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ దస్తావేజు దొరికిన వారు యీ క్రింది చిరునామాకు సమాచారం అందించగలరు.

వెల్లా కృష్ణవేణి, W/o.రామారావు
డోరునెం.4-6-1/1, వెంకటేశ్వరస్వామి గుడి వీధి,
కొవ్వూరు, తూ.గో.జిల్లా. సెల్: 9642634799

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 406/2012

Between:

1. శ్రీ ముత్తంగి బుచ్చిరామయ్య & 5గురు -వాద్దు

మరియు

1. శ్రీమతి పెరుగు పార్వతి (డైడ్)
2. శ్రీ పెరుగు పోతురాజు

& 18 మంది ఇతరులు -ప్రతివాద్దు

(ప్రతివాద్దు 17 టు 20 లను ఐ. నెం. 518/2019 నందు ఇచ్చిన ఆర్డరు ప్రకారం ఈ దావా నందు 1వ ప్రతివాది వారసులుగా చేర్చడమైనది)

టు:

20వ ప్రతివాది: శ్రీమతి గంగ్రోతు రత్నం, తండ్రి: లేటు గంగ్రోతు వెంకట్రావు, నివాసం: జేగురుపాడు గ్రామం, కడియం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాను వాదులు, ప్రతివాదులపై పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచూ దావాను దాఖలు చేసినందున సదరు దావాలో 20వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది. **28-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 28-12-2023

కె.యస్.యస్.వి.జి.వి.ఆర్.మూర్తి
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:20-12-23 సెల్: 9848616333